# *సాంకేతిక పరిజ్ఞానం మరియు వినియోగదారుల-ఇంటర్నెట్ విభాగంలో వినూత్న ఆవిష్కరణలను చేసేందుకు తమ స్టార్టప్ యాక్సలేటర్ కార్యక్రమాన్ని ఆవిష్కరించిన ఫ్లిప్‌కార్ట్*

- నేటి నుంచి ఆరంభించి ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ఫ్లిప్‌కార్ట్ లీప్ మరియు శక్తివంతమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి , స్టార్టప్ ఇండియాకు మద్దతునందించేందుకు వినూత్న స్టార్టప్‌లను గుర్తిస్తుంది
- ఎంపిక చేయబడిన స్టార్టప్స్ 16 వారాల మెంటార్‌షిప్ కార్యక్రమానికి హాజరుకానుండటంతో పాటుగా 25వేల డాలర్ల ఈక్విటీ -ఫ్రీ గ్రాంట్ గెలుచుకునే అవకాశం

బెంగళూరు, ఆగస్టు 10,2020 ః భారతదేశంలో అభివృద్ధి చెందిన ఈ-కామర్స్ మార్కెట్ ప్రాంగణం, ఫ్లిప్‌కార్ట్ నేడు కంపెనీ యొక్క మొట్టమొదటి స్టార్టప్ యాక్సలరేటర్ కార్యక్రమం 'ఫ్లిప్‌కార్ట్ లీప్'ను ఆవిష్కరిస్తున్నట్లు వెల్లడించింది. నూతన మరియు ఔత్సాహిక స్టార్టప్స్ వృద్ధి చెందేందుకు, విస్తరించేందుకు, సవాళ్లను ఎదుర్కొనేందుకు ఫ్లిప్‌కార్ట్ లీప్ సహాయపడటంతో పాటుగా భారతదేశపు వృద్ధి చెందుతున్న వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థకు తోడ్పాటునందిస్తూనే, స్టార్టప్ ఇండియాను వేగవంతం చేయనుంది. నేటి నుంచి ఈ కార్యక్రమం కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. బీ2సీ మరియు బీ2బీ స్టార్టప్స్‌ను ఫ్లిప్‌కార్ట్ లీప్ గుర్తించడంతో పాటుగా విస్తృతస్థాయి 16 వారాల వర్ట్యువల్ కార్యక్రమం ద్వారా వారు విస్తరించేందుకు తోడ్పడనున్నారు. ఈ కార్యక్రమం అంతటా, వ్యాపార, కార్యకలాపాల నిర్వహణ, ఉత్పత్తి మరియు సాంకేతిక విభాగాల నుంచి ఫ్లిప్‌కార్ట్ యొక్క నాయకత్వ బృందం ఎంపిక చేయబడిన స్టార్టప్స్‌కు మెంటార్స్‌గా వ్యవహరించడంతో పాటుగా అత్యుత్తమ ప్రక్రియలను గురించి వారితో పంచుకుంటారు. వీటితో పాటుగా మాస్టర్ క్లాస్ సదస్సులను పరిశ్రమ నిపుణులు నిర్వహించనున్నారు.

ప్రపంచశ్రేణి విలువ ఆధారిత ఉత్పత్తులను సృష్టించడంలో స్టార్టప్స్‌కు సహాయపడే పర్యావరణ వ్యవస్థను అందించడంతో పాటుగా అందుకు అవసరమైన ఉపకరణాలు, కార్యాచరణ, జ్ఞానం అందించడాన్ని ఈ కార్యక్రమం లక్ష్యంగా చేసుకోవడంతో పాటుగా మార్కెట్ సిద్ధమైన పరిష్కారాలను నిర్మించడంలోనూ వీరికి మద్దతునందించనుంది. సాంకేతిక పరిజ్ఞానం మరియు ఫ్లిప్‌కార్ట్ యొక్క అగ్రశ్రేణి మెంటార్ల యొక్క లోతైన పరిశ్రమ నైపుణ్య సహాయంతో, స్టార్టప్స్ అంతర్దృష్టులను మరియు అభ్యాసాలను నేర్చుకోవడంతో పాటుగా శక్తివంతమైన సాంకేతిక మార్కెట్‌లో పోటీతత్వంతో ఉండేందుకు తోడ్పడతారు. ఫ్లిప్‌కార్ట్ లీప్ ఇప్పుడు

అత్యున్నత సామర్థ్యం కలిగిన స్టార్టప్స్‌ను గుర్తించేందుకు ఐదు నేపథ్యాలను ఎంపిక చేసింది. వీటిలో రూపకల్పన మరియు భారతదేశం కోసం తయారీ; డిజిటల్ వాణిజ్యంలో ఆవిష్కరణ , వాణిజ్య పర్యావరణ వ్యవస్థకు సాధికారితనిచ్చే సాంకేతికతలు, సరఫరా చైన్ నిర్వహణ & లాజిస్టిక్స్ మరియు సంబంధిత లోతైన టెక్ అప్లికేషన్స్ ను ప్రారంభించడం ఉన్నాయి. సాంకేతికత మరియు వినియోగదారుల ఇంటర్నెట్ రంగంలో అత్యంత సృజనాత్మక పరిష్కారాలను గుర్తించడానికి ఈ నేపథ్యంలను ఎంచుకున్నారు. వీటిని వినూత్నంగా భారతీయ వినియోగదారుల కోసం నిర్మించారు. రాబోయే ఐదేళ్లలో ఈ-కామర్స్ యొక్క ప్రకృతి దృశ్యాన్ని సమూలంగా మార్చగల సామర్థ్యం ఉన్న వినూత్న పరిష్కారాలపై పనిచేసే స్టార్టప్‌లతో సహా ఈ నేపథ్యీకరణ విభాగాలలో డిజిటైజేషన్ మరియు సాంకేతిక ఆవిష్కరణలను తీసుకురావడంపై దృష్టి కేంద్రీకరించారు.

ఈ ఆవిష్కరణ గురించి కళ్యాణ్ కృష్ణమూర్తి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ మాట్లాడుతూ ''ఆవిష్కరణ దగ్గర నుంచి ఎక్కువ మంది అభిమానించే, దేశీయంగా వృద్ధి చెందిన బ్రాండ్లలో ఒకటిగా మారడం వరకూ ఫ్లిప్‌కార్ట్ ప్రయాణం, భారతదేశంలో స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ సామర్థ్యం ప్రదర్శించేందుకు అసలైన దూతగా ఉంది. ప్రతి రోజూ సాంకేతిక రంగంలో ఆవిష్కరణలు మరియు వైవిధ్యతలు వస్తున్న వేళ, మేము డ్రైవింగ్ స్కేలబిలిటీలో ముందంజలో ఉండాలనుకుంటున్నాం మరియు ఈ స్టార్టప్స్ పరిశ్రమకు అలాగే భారతీయ వినియోగదారులకు విలువను తీసుకురావడంలో సహాయపడాలనుకుంటున్నాం. ఫ్లిప్‌కార్ట్ లీప్‌ను ఈ సామర్థ్యం తెరిచేందుకు లక్ష్యంగా చేసుకోవడంతో పాటుగా ఆవిష్కరణలు, ఉత్సుకత, స్థానిక వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థకు అసాధారణతను తీసుకువస్తుంది మరియు ప్రభుత్వం యొక్క స్టార్టప్ ఇండియా కార్యక్రమాన్ని వేగవంతం చేయనుంది'' అని అన్నారు.

మరింతగా, జే వేణుగోపాల్, చీఫ్ ప్రొడక్ట్ అండ్ టెక్నాలజీ ఆఫీసర్, ఫ్లిప్‌కార్ట్ మాట్లాడుతూ ''గత కొద్ది సంవత్సరాలుగా భారతదేశంలో స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ సమూలంగా మారడంతో పాటుగా కొన్ని అత్యుత్తమ స్టార్టప్ ప్రయాణాలకు నిలయంగా నిలుస్తూ ఓ చక్కటి మార్గం కూడా వేసింది. తమ పరిష్కారాలను మార్కెట్‌కు తీసుకురావడానికి విస్తృతస్థాయికి సైతం వెళ్తున్న వ్యవస్థాపకుల టాలెంట్ పూల్ పెరుగుతుంది. ఓ కంపెనీగా తాము ఆ దశను దాటుకుని రావడంతో పాటుగా తమ సొంత విజయ చరిత్రను ఫ్లిప్‌కార్ట్ లిఖించింది. తమ తొలి దశలలోని స్టార్టప్‌లకు సహాయపడుతూనే విజయవంతమైన బ్రాండ్లుగా మారడానికి సహాయపడే కార్యక్రమాన్ని రూపొందించడానికి మా నెట్‌వర్క్‌ను వినియోగించాలని మేము కోరుకుంటున్నాము'' అని అన్నారు.

ఈ కార్యక్రమానికి రూపకల్పన చేయడంతో పాటుగా నిర్వహణను నరేన్ రావుల నేతృత్వంలోని ఫ్లిప్‌కార్ట్ యొక్క ప్రొడక్ట్ స్ట్రాటజీ అండ్ డెప్లాయ్‌మెంట్ బృందం చేస్తుంది. ఫ్లిప్‌కార్ట్ కామర్స్ కంపెనీలు (ఫ్లిప్‌కార్ట్ మరియు మింత్రా) మరియు విస్తృతశ్రేణి పర్యావరణ వ్యవస్థలోపల ఆవిష్కరణలను చేయడానికి ఈ బృందం బాధ్యత వహిస్తుంది.

కేవలం ఇండియాకు మాత్రమే ఆవిష్కరణలను తీసుకురావడంపై దృష్టి కేంద్రీకరించడం కాకుండా భారత్ వినియోగదారులు (ప్రధానంగా టియర్ 2 మరియు టియర్ 3+ నగరాలు)పై దృష్టి కేంద్రీకరించిన ఈ 16

వారాల కార్యక్రమాన్ని జిన్నోవ్ భాగస్వామ్యంతో తీర్చిదిద్దారు. స్టార్టప్స్ తమ సృజనాత్మక పరిష్కారాలను సిద్ధం చేసే అవకాశం తెరువడంతో పాటుగా వాటిని మార్కెట్ సంసిద్ధంగా చేసి 25వేల డాలర్ల ఈక్విటీ గ్రాంట్‌ను సైతం గెలుచుకునే అవకాశం కల్పిస్తుంది. ఫ్లిప్‌కార్ట్ లీప్ కోసం దరఖాస్తు చేసుకునే స్టార్టప్స్ ఖచ్చితంగా భారతదేశానికి చెంది ఉండటంతో పాటుగా త్వరగా స్వీకరించే ప్రమాణాలతో వర్కింగ్ ప్రోటోటైప్‌లో ఉండాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమం ముగిసిన తరువాత, ఫ్లిప్‌కార్ట్ లీప్‌లోని తుది అభ్యర్థులు తమ విజయవంతమైన నమూనాను ఇన్వెస్టర్లు, కార్పోరేట్స్, ఇతర పర్యావరణ వ్యవస్థ ప్లేయర్లకు డెమో-డే రోజున ప్రదర్శించాల్సి ఉంటుంది మరియు వారికి ఫండింగ్ చేసేందుకు సైతం ఫ్లిప్‌కార్ట్ ఆలోచించవచ్చు.

ప్రపంచంలో మూడవ అతి పెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను ఇండియా ప్రస్తుతం కలిగి ఉంది. పరిశ్రమ అంచనాల ప్రకారం స్థిరంగా వార్షిక వృద్ధి 12-15% ఉంది. నిజానికి, ఈ అధ్యయనాల ప్రకారం, ప్రతి రోజూ భారతదేశంలో 2-3 స్టార్టప్స్ పుడుతున్నాయి. అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఈ పర్యావరణ వ్యవస్థ కారణంగానే గత కొద్ది సంవత్సరాలుగా అత్యుత్తమ స్టార్టప్స్ ఎన్నో ముందుకు దూసుకువచ్చాయి. కేంద్ర మరియు రాష్ట్రస్థాయిల్లో ప్రభుత్వాల నుంచి మద్దతు పెరగడం మరియు స్టార్ట్ అప్స్ కోసం నియంత్రణ వాతావరరణం వృద్ధి చెందుతుండటం చేత, తరువాత బిలియన్ వినియోగదారులను ఒడిసిపట్టడానికి ఈ విభాగం సిద్ధంగా ఉంది.

ఫ్లిప్‌కార్ట్ లీప్ గురించిన మరింత సమాచారం మరియు దరఖాస్తు ప్రక్రియ కోసం దయచేసి https://www.flipkartleap.com/ చూడవచ్చు.

*ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ గురించి :*

భారతదేశంలో అగ్రశ్రేణి డిజిటల్ కామర్స్ సంస్థలలో ఒకటి ఫ్లిప్‌కార్ట్ గ్రూప్. దీని గ్రూప్ కంపెనీలలో ఫ్లిప్‌కార్ట్, మింత్రా, ఫోన్‌పే భాగంగా ఉన్నాయి. 2007లో ప్రారంభమైన ఫ్లిప్‌కార్ట్, కోట్లాది మంది వినియోగదారులు, అమ్మకందారులు, చిరు వ్యాపారులను భారతదేశపు ఈ-కామర్స్ విప్లవంలో భాగంగా చేసింది. నమోదిత వినియోగదారుల సంఖ్య 250 మిలియన్లు మరియు 80కు పైగా విభాగాలలో 150 మిలియన్ ఉత్పత్తులను అందిస్తుంది. భారతదేశంలో ఈ-కామర్స్‌ను ప్రజాస్వామ్యీకరించడంలో మా ప్రయత్నాలలో, ప్రాప్యత మరియు స్థోమతను చేరువ చేయడం, వినియోగదారులకు ఆహ్లాదం కలిగించడం, ఈ పర్యావరణ వ్యవస్థలో లక్షలాది ఉద్యోగాలను సృష్టించడం మరియు నవీనతరపు వ్యవస్థాపకులకు మరియు ఎంఎస్ఎంఈలకు సాధికారిత కల్పించడం వంటివి పరిశ్రమలో ఎన్నో నూతన ఆవిష్కరణలు చేయడానికి మాకు స్ఫూర్తి కలిగింది. ఇటీవలనే మా నూతన డిజిటల్ మార్కెట్‌ప్లేస్, ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ ప్రారంభించడమన్నది భారతదేశంలో కిరాణాలు మరియు ఎంఎస్ఎంఈలు వృద్ధి చెందే వేగాన్ని పెంచడం పట్ల మా నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. క్యాష్ ఆన్ డెలివరీ, నో కాస్ట్ ఈఎంఐ, ఈజీ రిటర్న్స్ వంటి వినియోగదారులకు అనుకూలమైన సేవల ద్వారా ఆన్‌లైన్ షాపింగ్‌ను మరింత అందుబాటులోకి లక్షలాది మంది భారతీయులకు ఫ్లిప్‌కార్ట్ తీసుకువచ్చింది. ఆన్‌లైన్ ఫ్యాషన్ మార్కెట్‌లో సుప్రసిద్ధ స్థానంలో ఉన్న మింత్రా మరియు భారతదేశపు అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న డిజిటల్ చెల్లింపుల ప్లాట్‌ఫామ్ ఫోన్‌పేతో పాటుగా ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్‌తో కలిసి ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ ఇప్పుడు సాంకేతికతతో భారతదేశంలో వాణిజ్యంను మార్చడానికి ప్రయత్నిస్తుంది.

For more information, please write to: media@flipkart.com